# భాగ్యలక్ష్మి

**మాదిరెడ్డి సులోచన**



రఘుపతిని భాగ్యలక్ష్మి వరించింది.

లాటరీ వచ్చింది. ఒకటి. రెండు వేల రూపాయలా లక్షరూపాయలు! నేను ఏదో లాటరీవారికోసం అడ్వర్ టైజ్ చేస్తున్నాను అనుకోకండి.

నిజంగా. అక్షరాలా వచ్చింది.

లక్ష రూపాయలు చూడని ముఖంలా ఉందేమిట్రా, అని అనుకునేరు.

లక్ష రూపాయలు ఒక సినిమా తారకొస్తే ఆశ్చర్యపోనక్కరలేదు. అలాంటి లక్షలు ఆయన రోజూ చూస్తున్నవే.

ఒక వ్యాపారికి వస్తే ఇక అనుకునేందుకు ఏముంది. అతను నల్లధనం. తెలధనం లక్షలకు లక్షలు చూస్తూనే ఉంటాడు.

డాక్టరు. ఇంజనీరు చదివిన కుర్రాళ్ళు లక్షలు చూడకపోయినా. మామగారి నోటి నిండుగా వింటారు. ఇక్కడ లాటరీ వచ్చింది ఆశ, ఆశయము లేని బడి పంతులుకు.

రఘుపతి లక్షను గూర్చి యెప్పుడూ ఊహించి కూడా ఉండడు! అంతదాకా యెందుకు?వంద రూపాయలు కూడా సరిగా చూడలేదంటే అతిశయోక్తి కాదు. జీతం వచ్చిన్నాడు మాత్రం కొన్ని వందల రూపాయలు రెండు. మూడు గంటలు జేబులో ఉంటాయి. ఇంటికి వెళ్ళగానే తన పస్సు చార్జీలకు ఓ ఇరవైరూపాయలుంచుకుని భార్యకిచేస్తాడు. ఆమె దగ్గరయినా ఉంటుందా? తెల్లనారే సరికి ఖర్చయిపోతుంది. అంటే ఇంటద్దె. పాలవాడికి, కిరాణా కొట్టువాడికి . అన్నీ పోగా మిగిలినవి, ఒక సినిమా. కూరకాయలకు ఉపయోగిస్తారు. నెలంతా కటకటగానే ఉంటుంది. అలాంటి రఘుపతికి లక్ష రూపాయలు వచ్చాయి. అతను యెగిరి గంతువెయ్యలేదు. డబ్బంతా బాక్సులో తీసుకపోయి భార్య ముందుంచి,బ్యాంకు దాచానా. లూటీ చేశానా అని అడగలేదు. గోపాలం లాటరీ డ్రా ఫలితాలు చూస్తూ "నీ టికెటు ఏది?" అన్నప్పుడు తెల్ల మొహము వేశాడు రఘుపతి.

"ఏ టికెట్టు?"

"అదేనోయ్ మనిద్దరము స్పాట్ వ్యాల్యుయేషన్ కు వెళ్ళినప్పుడు కొన్నాము చూడు."

"అదా! యెక్కడో పెట్టాను." జ్ఞాపకం చేసుకోవటానికి ప్రయత్నిస్తూ, మెల్లగా అన్నాడు.

"ఏం రఘూ యిత్యవు మనిషివోయ్! దేనిమీద ఆసక్తి లేదూ."

"సరే. మలాంటి వారికి లాటరీ వస్తుందటోయ్!" అన్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చి నోట్సు తయారు చేస్తున్నప్పుడు నోటుబుక్కులో నుంచి టికెట్టు జారిపడింది.

అది తీసి చూస్తే లక్ష రూపాయల బహుమతి వచ్చిన నంబరు తన టికెట్లో ఉన్నది. విస్ఫారిత నేత్రాలతో మరోసారి చూశాడు.

"సీతా! ... ఓ సీతా.... త్వరగా ఇటురా ..."

రెండు నిమిషాల తరువాత వచ్చింది అతని అర్ధాంగి సీత.

"ఇదిగో. ఈ టికెట్టు నంబరు. ఇక్కడున్న నంబరు ఒక్కటే కదూ?" వణుకుతున్న చేతులతో భార్యకు చూపాడు టికెట్టు.

"అం.. ఒక్కటే. బాప్‌రే ఫస్ట్ ప్రైజ్.. టికెట్టు మనదేనా?"

"అం .. మనదే" అతని కంఠం కంపించింది.

"ఏమిటి.... నిజమా?" సీతకు గమ్మత్తుగా ఉంది.

"ఏమిటమ్మా ఆ నిజం?" గోపాలం వచ్చాడు.

"అన్నయ్యగారూ .. మాకు .. మాకండి లాటరీలో లక్ష రూపాయలు వచ్చాయి." భర్తకు దూరం జరిగి నిల్చుంది.

"ఆఁ . ఏదీ?...నిజమేనోయ్." నీరసంగా పేపర్ ప్రక్కన పెట్టాడు.

"నేను ప్రతిసారి కొంటాను దీని దుంప తెగిరి ఒక్కసారీ రాలేదు. బలవంతంగా కొనిపించాను నీచేత. అదృష్ట దేవత చూడవోయ్ .." అతని వాలకం చూస్తే టికెట్టు లాక్కుపోతాడమోనన్న భయం పట్టుకుంది. అందుకే అది అందుకుని అపురూపంగా దాచుకుంది. మరి కాసేపు తన దురదృష్టానికి వగచి. ఈ వార్త ప్రచారం చెయ్యవలసిన బాధ్యత తనపై ఉందన్నట్లు వెళ్ళిపోయాడు గోపాలం.

"ఇది ....ఇది నిజమేనాండి?"

"నిజమే అనుకోవాలి మరి..." అన్నాడు. ఆటనుండి తిరిగి వచ్చారు అజయ్. విజయ్.

"బాబూ! మన కష్టాలు తీరాయి రా" ఇద్దరి కొడుకులను దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుంది. భార్య సంతోషం చూస్తే రఘుపతికి ఉత్సాహంగా ఉంది. కుర్చీలో నుంచి లేచి భార్యకు దగ్గరగా వచ్చాడు.

"నేనేం పాపం చేశాను?" గుస గుసగా అడిగాడు.


"ఉష్! పిల్లలు వింటారు, మీకు రాత్రికి" అన్నది. ఆమె కెంతో ఉత్సాహంగా ఉంది. ఒక చట్రంలో బిగించుకుని బ్రతికారువారు. ఒక్కనాడయినా తమ కోరికలు తీర్చుకున్నారా? తను ఏం కొనాలో ఆలోచించసాగింది.


"ఏమండీ, ఈ రెండు గదుల్లో ఇరికి ఇరికి చస్తున్నాము. పాతిక వేలు పెట్టి ఓ ఇల్లు కొందామండీ ..."

"నీ ముఖం? పాతిక వేలకు ఇల్లు ఇచ్చే








కాలం పోయింది ఓ నలభై లేక దేక మాదిరి ఇలు రాము."

"పోనివ్వండి లక్ష వస్తాయిగా నలభై వేలకు ఇలు కొందాము."

"డబ్బు చేతికి రానియ్యి. అలాగే కొందాము."

"రాకేం చేస్తుంది? నాల్గు మంచి బట్టలు కొనుక్కుందాము. ఎప్పుడూ ఎరి ఏరి పాతికకు నది కొన్న బట్టల."

"తప్పకుండా కొనుక్కో. వెయ్యి రూపాయలు ఇస్తాను సరా?" అన్నాడు.

"ఓ పదివేలు మన ఖర్చుకి. నలభై వేలు ఇలు పోగా యాభై వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేదాం. పిల్లలు చదువులకు ఏ చేనాటికి వెతుక్కోవలసిన పని ఉండదు" అన్నది.

"పది వేలు మన ఖర్చులకు అంటున్నావు, అంత లేసి ఖర్చులమున్నాయి సీతా?"

మనము నాల్గు మంచి బట్టలు కొనుక్కోవా! నాకు కాశ్మీరు చూడాలని చాలా కుతూహలంగా ఉందండీ. పిల్లలతో వెడితే రెండు వేలన్నా అవుతాయి. మీరో మోటార్ సైకిల్ కొనుక్కుందురుగాని" లెక్క చెప్పింది సీత.

ఇంతా ఎమిటో అర్థంగాక బిక్కముఖాలు పెట్టారు పిల్లలు. ఆ రాత్రి అందంగా, ఆనందంగా కలలో గడిచిపోయింది. అందుకే అంటారు కాబోలు అనుభవము కంటే ఆశ తియ్యనిదని.

మర్నాడు అభినందనలు అందుకోలేక ఉక్కిరి బిక్కిరి అయ్యాడు రఘుపతి.

"కంగ్రాట్స్! అదృష్టవంతుడవోయ్" హెడ్ మాష్టరు అభినందించారు.

"నీ ఉద్యోగం చేసిన డబ్బు మొత్తం చేర్చి పెట్టినా లక్ష అవుద్దా!" తెలుగు టీచర్ కళ్ళు వెళ్ళబెట్టాడు.

"ఏదయినా వ్యాపారం పెట్టు" లెక్కల టీచర్ సలహా.

"వ్యాపారం కన్నా షేర్సు కొనవోయ్" ఇంకొకతను సలహా ఇచ్చాడు.

"వ్యాపారం, షేర్సు అన్నీ తరువాత, ఇప్పుడో బ్రహ్మాండమైన పార్టీ కావాలి" కొందరు తొందర చేశారు.

"డబ్బు రానివ్వండి, తప్పక పార్టీ ఇస్తాను" అన్నాడు.

"అదేం కుదరదోయ్! కావాలంటే వంద రూపాయలు అప్పుగా ఇస్తాను" గోపాలం వందరూపాయలు తీశాడు. ఇక కాదనలేక పార్టీ ఇచ్చాడు.

ఇంటికి వచ్చాక సీతముఖం ముడిచింది.

ఒక్క రోజులో వందరూపాయల ఖర్చా?"

# సామిధేని

స్వాదుజీవిత మొరులకు మీనుగటి
పుట్టుయోగుల వలె నొక్క చెట్టుక్రింద
యుగయుగంబులనుండి
ఈ యుర్విపైన
జీవములు నిల్పుకొనుచిరంజీవి నేను.

మండుటెండలనెండి యుచ్చండమైన
వర్ష ధారల తడిసి యపార్థ శీత
భీతి వణకుచునెట్లో జీవించుచుంటి
వికృత నిర్జీవ పాషాణ విగ్రహమటు–

దయదలంచెనో దైవపదార్థమొకడు
వచ్చెసంక్రాంతి నాయింటివరకు నేడు
భోగిమంటలు మింటికి బుగులుకొలిపి
క్రతువుసాగింతు జగము లక్కజమునొంద–

ఇది యపూర్వ హోమంబిది
హితకరంబు
సామ్యగానంబు దీనికి సామిధేని
కష్టసమిధల నొక్కటొక్కటిగ విసరి
క్షణములోపలనే భస్మసాత్కరింతు–

నేను త్రికరణశుద్ధిగ ఈ నవీన
యజ్ఞ మొనరింతు నేని లోకజ్ఞులెల్ల
సహకరింతురయేని యీ సమవీథి
సంకురింపకపోవునే యమృతఘటము

## శనగన నరసింహస్వామి

---

"మరి ఒక్క రోజులో లక్షరూపాయలు రాలేదా? కొన్ని ఖర్చులు తప్పవు సీతా" అన్నాడు. ఆమె ఒక నిట్టూర్పు విడిచింది.

అంటువ్యాధిలా బంధువు లందరికి ఈ వార్త వ్యాపించింది. ఒకరొకరే రావటం, అభినందించటం. సీత ఇచ్చిన కాఫీలు సేవించటం జరుగుతుంది. నెలకని తెచ్చుకున్న కాఫీపొడి నాల్గు రోజులలో అడుగు తేలింది. మళ్ళీ అయిదు వందల గ్రాములు తీసుకువచ్చింది.

వారం పదిరోజులకు కావలసిన ఫార్మాలిటీస్ పూర్తిచేసి డబ్బు తీసుకుందామని వెళ్లాడు. పాత్రికేయులు చుట్టు ముట్టారు.

మూడోవంతు టాక్సు క్రింద తీసుకుని అరవయి ఆరువేల చిల్లర ఇచ్చారు. చేతులు వణుకుతుండగా డ్రాఫ్ అందుకున్నాడు రఘుపతి. వెలవెల పెట్టి వెంటే ఉన్నాడు గోపాలం.

"బ్యాంకుకు వెడదాము" ఇదరూ వెళ్లారు. అక్కడ డ్రాఫ్‌తో అకవుంట్ ఓపెన్ చెయ్యమన్నారు.

"నీకు బ్యాంకులో అకవుంటే లేదా?" గోపాలం ఆశ్చర్యంగా చూశాడు. 'నాకే కాదు. నాలాంటి సగటు జీతగాళ్ళకు చాలా మందికి లేదని తెలియదు కాబోలు' అనుకున్నాడు.

"లేదు" అన్నాడు ఇబ్బందిగా. కొన్ని సార్లు కొన్ని పరిస్థితులు ఒంటరిగా ఎదురుకోవడం మంచిది. అతనికి చిరాకు కలిగింది.

ఓ పది రూపాయలతో అకవుంట్ ఓపెన్ చేసి, డ్రాఫ్ డిపాజిట్ చేసి వచ్చాడు. తన ఊహలు సంతోషం భార్యా బిడ్డలతో పంచుకోటానికి వీలులేదు. యెవరో ఒకరు రావటంతో. రఘుకు ఇలాంటి పరిస్థితి అలవాటు లేదు.

"ఆ డబ్బుతో ఏం చేస్తారు?" ప్రతి ఒక్కరు అదే ప్రశ్న! ఎడుపు వచ్చింది సీతకు. తియ్యని ఊహలు, ఏకాంతములో భర్తతో చర్చించాలని ఉంది. అర్థ రాత్రి వరకు హడావుడే!

మర్నాడు సెలవు పెట్టి ముఖ్యమయిన స్నేహితులందరినీ మంచి హోటల్‌కి. సినిమాకి తీసుకువెళ్ళాడు. పిల్లలు యెప్పుడు మిఠాయి కావాలన్నా రెండణాల జిలేబి తప్ప కొనిపెటలేదు. ఒక కేజి పుల్లారెడ్డి స్వీట్స్ ప్యాక్ చేయించాడు. ఇంటికి వెడదామంటె ఒక పట్టాన వదిలిపెట్టరు స్నేహితులు, బంధువులు. తెలిసినవారు.

"ఏదయినా ఇండస్ట్రీ పెట్టవోయ్!"

"ప్రతివాడు ఇండస్ట్రీ పెడదామనుకునే వాడే. లేబర్ ప్రాబ్లమ్స్, గోల, యెందుకోయ్ హాయిగా ఓ సినిమా తియ్యి. నీ చేతిలో ఉన్నది నువ్వు పెట్టు. మిగతాది డిస్ట్రిబ్యూటర్ పెడతాడు" మరొకతను సలహా ఇచ్చాడు. అతనికి వేషం వెయ్యాలని చాలా కోర్కెగా ఉంది.

"మహా, మహా వాళ్ళే నెత్తిన గుడ్డేసుకుని పోతున్నారు. సినిమా అంటే జూదమోయ్! కొన్నిసారు అన్ని హంగులూ వున్నా చిత్రం వారం రోజులు ఆడటంలేదు. కుక్కల్ని, పిల్లుల్ని పెట్టితీసిన చిత్రాలు వందరోజులు పోతున్నాయి. అయినా నీ డబ్బు ఏ మూలకు? కంట్రాక్ట్ చెయ్యి. కావాలంటే నేను పార్టనర్‌గా చేరుతాను" మరొకతను సలహా ఇచ్చాడు.

రఘుపతికి మతిపోతుంది. వీళ్ళంతా ఎవరు? ఎందుకు పీక్కుతింటున్నారో అర్థం కాలేదు. మా ఇద్దరి సంభాషణ కూడా విన లేదు కాని వీరు డబ్బున్న వారినే ఆశ్రయిస్తారా. సలహాలు ఇస్తారా!

మాట తిరగకుండానే వెయ్యి రూపాయలు 'హరీ' మన్నాయి. పార్టీలకు, సినిమాలకు భార్యా భర్తలు మాట్లాడుకోన టానికి కూడా సమయం దొరకటంలేదు. పిల్లలను పిలిచి ముద్దు పెట్టుకోవటానికి సమయంలేదు. ఎంతకావాలంటే అంత డబ్బు అని పించసాగింది. అతను బయటినుంచి వచ్చే సరికి సీత గాఢ నిద్రలో ఉంది. బలవంతంగా తలుపులు తీయించవలసివచ్చింది.

"అబ్బో. బంగారంలాంటి నిద్ర పాడు చేశావు" అన్నది ఆవులిస్తూ.

"సారీ సీతా .." రఘుపతి జవాబు చెప్పాడు. ఆమె నిద్రమత్తు పటాపంచలయింది.

"మీరు....మీరు.... త్రాగారా?" ఆమె కంఠం వణికిపోతుంది.

"సీతా... నన్ను క్షమించు. వాళ్ళు నా మొగతనాన్నే ఛాలెంజ్ చేశారు .."

"ఛ సై త్రాగారు. రేపు ఓ అమ్మాయిని ముందు పెట్టి ఛాలెంజ్ చేస్తారు. అప్పుడూ అంతేనా? .."

"సారీ అన్నాను కదా సీతా. అందుకే ఆలస్యంగా వచ్చాను. ఇక పార్టీ పండుగ లుండవు. నిజం." ఆమె చెయ్యి నొక్కాడు సీత దుస దుసలాడుతూనే పడకచేరింది.

"ప్లీజ్! సీతా, రేపు ఉదయమే ఎటన్నా వెళ్ళి పోదాం."

"ఎటుపోతాం ఏటొకి?"


"ఎల్లొక కాదు డియర్! యాదగిరి గుట్టకు వెళదాం. నీకు తిరగటం అంటే ఇష్టం కదా..." ఆమెను బతిమాలి కోపము పోగొట్టాడు. ఉదయమే లేచి స్నానాలు చేసుకుని. మొదటి బస్సుకు వెళ్ళటానికి నిర్ణయించుకున్నారు


ఉదయం లేచి రఘుపతి స్నానము చేశాడు సీత పిల్లలను లేపి స్నానాలు చేయిస్తుంది. తలుపు బాదిన చప్పుడయింది. పాలవాడేమో, ఇంత త్వరగా వచ్చాడా. అనుకుని తలుపులు తీశాడు. గోపాలం నిల బడి ఉన్నాడు.

"నువ్వా!" ఆశ్చర్యపోతూ అడిగాడు. గోపాలం ఇంట్లోకి వచ్చాడు.

"ఏమిటి ఇంత త్వరగా వచ్చావు?"

"మరి ఏమిటి? నువ్వు మామూలు మని షివా? లక్షాధికారివి. తెలవారితే బోలెడు మంది ఆశ్రిత జనులు. ఏదయినా మాట్లా



డాలంటే యెవరూ రాకముందే దర్శనము చేసుకోవాలి "

"ఛ. నీతో అలా మాట్లాడుతానా గోపాలం!"

"ఏమోమరి...సీతమ్మా. మీ ఆయనకు లాటరీలంటే నమ్మకమే లేదు. నేను బల వంతంగా కొనిపించాను" అన్నాడు – నీకు లక్షరావటం నావల్లేకదా అన్నట్టుంది ధోరణి.

"ఇంతకీ ఇంత ఉదయమే వచ్చిన సంగతి చెప్పలేదు."

"ఏం లేదు. మా బావమరిదికి కొత్త స్కూటర్ వచ్చింది. పాతది అమ్మాలను కుంటున్నాము "

"అలాగా!" అన్నాడు.

"అవును. బయటకొంటే నాల్గు అయి దుకు తక్కువరాదు. వాడిని బాగా తిటాలే, మీ అక్కకు కానుకగా ఇవ్వవచు కదా అని, అప్పుడు మూతికు దిగాడు."

"ఇంకేం కొనెయ్యి."

"నిజంగానా! నిజమా రఘుపతీ!"

"లాభంగా వస్తున్నప్పుడు ఆలోచించ కూడదు. కొనెయ్యి" అన్నాడు.

"థాంక్యూ.. థాంక్యూ .." వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు గోపాలం.

"నాకు థాంక్స్ చెబుతాడేం సీతా!" ఆశ్చర్యంగా అడిగాడు.

"బహుశ స్కూటర్ డబ్బు మిమ్మల్ని అడుగుతాడేమో" సీత అన్నది. కొన్ని విషయాలో యెంత సీరియస్‌గా ఆలోచిస్తారో స్త్రీలు, మరికొన్ని విషయాలో అంత నిశ్చింతగా ఆలోచిస్తారేమో. యాదగిరి గుట్ట నుంచి తిరిగి వచ్చిన మర్నాడే అర్థం అయింది సీత ఊహ నిజమేనని. గోపాలం స్కూటర్ మీద బావమరిదితో వచ్చాడు. రఘుపతిని పూర్తిగా ఆకాశానికెత్తాడు. తమ స్నేహం దామన్, పథియస్‌లకన్న గొప్పదని చెప్పుకున్నాడు. సీత కాఫీలు ఇచ్చింది.

"రఘుపతి. చెక్కు ఇస్తావా, రేపు క్యాష్ ఇస్తావా!" గోపాలం అడిగాడు.

"యెంత?" రఘుపతి మాట బయటికి రాలేదు.

"మూడు వందలు అడ్వాన్సు నేను ఇచ్చానులే. ఇరవై ఏడు వందలు చాలు..."

రఘుపతి ఇరకాటంలో పడ్డాడు లేదన టానికి వీలులేదు. కాదనటానికి నోరురాదు. ప్రాణాలు బిగబట్టుకుని చెక్కు మీద సంతకం పెటాడు. అతను అభినందించి, కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోయాడు.

"చెక్కు బుక్కుమీద సంతకాలు పెట్టి బజారులో పారవేయండి. కావల్సినవారు తీసుకుంటారు." రుసరుసలాడింది సీత.

"నేనేం చేయాలో చెప్పు సీతా."

"మనకు కొనేవి, తినేవి లేవా?" సీత కోపము నిజము అయిందేననుకున్నాడేమో, మాటాడలేదు. మర్నాడు వెళ్ళి నాల్గు చీరలు కొనుక్కుంటాననుకున్న సీతకు మనసు ఒప్పలేదు. ఇంటికి కావలసినవి యెన్నో ఉన్నాయి. పిల్లలకు, భర్తకు బట్టలు తీసుకుంది. దుప్పట్లు బ్లాంకెట్లు కొనే సరికే వెయ్యిరూపాయలుఖర్చయిపోయాయి. ఇంటికి వచ్చేసరికి సీతతల్లి కామాక్షమ్మ ఇంట్లో వుంది. ఆమెకు సీతంటే పెద్దగా ఆప్యాయత లేదు. రెండో కూతుర్ని రెండవ సంబంధానికిచ్చి చేశారు. ఆమె లక్షాధికారి భార్య. యెప్పుడూ ఆమె కబుర్లే. ఆమె గొప్పలే చెప్పేది. తనింటికి పెద పాపను కడుపుతో ఉన్నప్పుడు లాంఛన ప్రాయంగా తెచ్చింది నూడిదలు. అంతే. తను మాత్రం పిల్లలకోసం, వాళ్ళ పిలి చినా మానినా సంవత్సరానికోసారి వెళ్ళి, వారంరోజులుండి వచ్చేద.

"అంతా బావున్నారా అమ్మా!"

"అంతా బావున్నారు. నువ్వేమిటే అలా చిక్కిపోయావు!" ఆప్యాయంగా అడిగింది. ఆ ఆప్యాయత వెగటుగా తోచింది

"నేను లావుగా యెప్పుడున్నాను!"

"అదేమన్నమాట! పెళ్ళికి పూర్వము నిండుగా లేవూ! పిల్లలు. చాకిరి. ఈసారి ఓ రెండు నెలలుండనిదే ఊరుకోను" అన్నది. సీత మాట మార్చి ఊరివారందరి క్షేమసమాచారాలు అడిగింది. రెండురోజులు గడిచాయి. ఆరోజు సాయంత్రము రఘుపతి త్వరగా వచ్చాడు. సీత హడావుడిగా పకోడీలు చేసింది. అందరు కూర్చుని సరదాగా తిన్నారు.

"ఒక్క మాటుందే అమ్మాయ్ ...." కామాక్షమ్మ యెంతో ఇదిగా అడిగింది. సీత ఏమిటన్నట్టు చూచింది.

"చెలి అందరికంటె చిన్నది. మంచి సంబంధం వచ్చింది మీ నాన్నగారు అయిదు వేలతో ఒగుమస్తాను కుదర్చాడు. నేనే అడ్డు పడ్డాను. పోలీసు ఇన్‌స్పెక్టరంట. పది వేలలో ఉన్నారు. దానిచెల్లెలంటె దానికిష్టం లేదా. అంటూ వచ్చానే అమ్మా ఏం చేస్తావో," అన్నది.

"మా సీతమ్మ బ్రతుకంటే... అదేమో మా విమలనేం అడుగుతారు. పెట్టి పుట్టింది బజార్లోకి కొత్తచీర రావటం పాపం...." మురిసిపోయె తల్లి.

"మా వంశానికి పేరు తెచ్చేది. మాకో చెయ్యి అందించేది మా విమలే" అనుకున్న తల్లి. ఈనాడు యెలా అడుగుతుంది?

"చెల్లిని అడగలేకపోయావా?" అన్నది ఉక్రోషం పట్టలేక.

"అది ఇప్పుడే. ఈసారి పంటంతా దెబ్బ తిన్నది. నువ్వు కాదనకు సీతా! నీకు ఆడ పిల్లలు లేరు. కూతురయినా, చెల్లెలయినా అదే" ఆమె కంట తడి పెట్టింది. విద్యాహీను రాలయిన తల్లి 'ధనమే మూలమ్ ఇదమ్ జగత్!' అనుకుంది. తను చదువుకుంది. అంత సంకుచితంగా ఆలోచించలేక పోతుంది. అందుకే అయిదు వేలతో తల్లిని వదిలించుకుంది సీత. ఒక్కొక్కసారి బేంక్‌నుంచి డబ్బు తీస్తుంటే దిగులుగా ఉంది. అసలు మనఃశాంతి లేకుండా పోయింది.

"ఏమండీ! ఈ డబ్బు మనదగ్గరుండదు. ఇల్లు, గిల్లు తరవాత కొంతాము ఫిక్స్ డిపాజిట్ చెయ్యండి" అన్నది.

"రేపే వెడదాము " అన్నాడు. ఆ రాత్రి కాస్త నిశ్చింతగా కునుకు తీశారు, తెల్ల

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం. అంగము చిన్నదై, అవసర కాలమందు అసంతృప్తి. ఇక్లనష్టము. నపుంసకత్వము. హెర్నియా. చర్మ వ్యాధులు. పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం(బుడ్డి) మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ. కండి. డా॥దేవర. ఫోన్:551. మార్వాడి గుడివద్ద. తెనాలి. బ్రాంచి 9-డి. శివాజీ స్ట్రీట్. మద్రాస్-17.

SUVARNA

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

వారే సరికి రఘుపతి తల్లి, తమ్ముడు ఇద్దరు వచ్చారు. వారిని చూడగానే వచ్చిన పని తెలిసిపోయింది. ఆవిడ రాగాలాపన మొదలుపెట్టింది.

"లక్ష రూపాయలు నా కొడుక్కు వచ్చాయంటే పిచ్చి సన్యాసిని యెంతగా యెదిరి చూచానని.... నా కొడుక్కు డబ్బువచ్చిందని తెలిసి, తోబుట్టువులకు కట్నాలు, కానుకలు తీసుకువస్తాడని... పెళ్ళాం బెల్లం అని ఊర్కే అన్నారా" జర్రున చీదేసింది.

"ఇదిగో బెల్లమయిన పెళ్ళానికి ఠగే వాడు మీ అబ్బాయి తొడుగు..." కంయిమంది సీత. ఆమె యెన్ని మాటలయినా భరిస్తుందిగాని అనవసరంగా యెవరన్నా ఒక్కమాట అన్నా రోషమే.

"మేము చూడొచ్చామా? మీరు తెచ్చుకున్నది మాకు లెక్క చెబుతున్నారా?" దీర్ఘం తీసింది పెద్దావిడ.

"లెక్క చెప్పుకిపోయినా ఆడంబరాలకు పోయి సూత్రం తాడు కూడా అమ్ముకోలేదు" జవాబిచ్చింది సీత. సీత అత కాలం వాడు ఒంటినిండా బంగారముండేది. సీత పెళ్ళికి చిహ్నమెత్తు లేకుండా చేశారు.

"గుడొచ్చి పిల్లను వెక్కిరించిందట. యెంత మాటన్నావు....నిమొగుడు బి. ఎ. బి.ఇడి. యెలా పెంగబెటాడనుకున్నావే" ఆవిడ రామాయణం విప్పింది. రఘుపతి ఇద్దర్ని కోప్పడి నోరు మూయించాడు. చెల్లెండ్ల సారెల క్రింద అయితేనేం. తమ్ముడి వ్యాపారం క్రింద అయితేనేం మరో పది వేలయిపోయాయి. రఘుపతి తల్లి వెళ్ళిపోయింది.

"ఈ నాటికి సరిగా మనకు లాటరి వచ్చి నెల రోజులయినట్టుంది ఇరవై వేలు ఖర్చుపెట్టాము. యెంత బావుంది! యెంత బావుందో మన ప్రణాళిక" భర్తకు కాఫీ ఇస్తూ అన్నది సీత.

"ఒక మా చెల్లెలకు ఇచ్చింది తప్ప అంతా తిరిగి వస్తుంది కదే...." అన్నాడు.

"చిల్లు పంచులు పెట్టుకు కూర్చోండి" అన్నది విసురుగా. ఆమిగిలిన నలభై మూడు వేలన్నా ఫిక్స్ చేదామని బ్యాంకుకు వెడితే అక్కడ ముప్ఫైతొమ్మిదే దర్శనమిచ్చాయి రఘుపతి అపరాధిలా తల వంచాడు.

"మా హెడ్ మాష్టారి అబ్బాయి అమెరికా వెడుతున్నాడు... అహం .. అదికాదు సీత...." నచ్చ చెప్పబోయాడు.

"ఇక నాకేం చెప్పొద్దు..." విసుక్కుంది. ఓ నాలు వేలు కరెంట్ అకవుంటో ఉంచి. మిగతాది ఫిక్స్ చేశారు, ఇక యెవ్వరూ

ఉచితం!! **ముత్యాల సరాలు** FREE!

# ఎవ్వరూ వారికోసమే బ్రతకరు

విపరీతమైన వర్షం కురుస్తుంటేగా కొంతమంది ఒక పాత గోడచాటున నిలబడ్డారు. ఉన్నట్లుండి గోడ కూలిపోయింది. దానిని అనుకొని నిలబడ్డ వారంతా క్రిందపడ్డారు. మట్టి, రాళ్ళు, దుమ్ము వారిని కమ్మివేసింది. దెబ్బతిన్నవారి కేకలు విని పెద్దగుంపొకటి అక్కడ చేరిందిగాని, ఎవ్వరికివారే ఏమియు చేయక ఊరికే నిలబడి చూస్తూవున్నారు ఉన్నట్లుండి. గుంపులో నుండి ఒక స్త్రీ బయటకు వచ్చి ఊరికే చూస్తూ నిలబడివున్న పురుషుని భుజంమీద తట్టి "నీ తమ్ముడు ఆ రాళ్ళమధ్య ఇరుక్కున్నాడు" నీకు తెలుసా? అని అడిగింది. ఆ మాట వినగానే వాడి ముఖం వెలవెలబోయింది. తన చొక్కా విసిరి పారవేసి ఒక పార తీసుకొని కుప్పగా కూలివున్న మట్టిని, రాళ్ళను తొలగిస్తు వాటిక్రింద నలిగిపోతున్న వారిని విడిపించుటకు. లేవదీయుటకు పూనుకున్నాడు

మానవ జీవితంకూడా అంతే. పాపపు ఊబిలో కొట్టుకుపోతూ తమ్మును తాము విడిపించుకోలేక. ఎవరైన వారి గూర్చి పూచి తీసికొని వారిని విడిపించగలరేమో ననే ఆశతో, ఎదురుచూసేవా రెంతమంది లేరు

"అయ్యో? ఈ చిక్కులను చక్కబరిచే వారెవ్వరన్నా ఉన్నారా? ఈ బంధకములను ఎవ్వరైన విడదీయగలరా? ఈ కష్టాలను ఎవ్వరైన పరిహరించగలరా? ఈ కన్నీళ్ళు ఎవ్వరైనా తుడవగలరా?" అని విలపిస్తూ కేవలం నిస్సహాయతతో కూర్చొన్నవారు ఈనాడు లోకములో అనేకులున్నారు.

"ఎవ్వరూ తమ కోసమే బ్రతకరు ఎవ్వరు తమకోసం మరణించరు" మన చావు బ్రతుకులు మనచుట్టువున్న సమాజంమీద ఒక చెరగని ముద్ర వేయగలవని ఎన్నడైన ఆలోచించారా?

ధనమిస్తే నేగాని రోగులను చూడని వైద్యునొకనికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఒక కుర్రవాడు స్కూటర్ మీద వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడని, కదిలే స్థితిలో లేడని వెంటనే రమ్మని ఎవరో పిలిచారు. వైద్యుడు వెళ్ళలేదు. అంతలోనే కొంతమంది ప్రమాదములో చిక్కుకున్న కుర్రవానిని మోసుకొని తన ఇంటికే వచ్చారు. బాలుడు ఎవ్వరో కాదు తన కుమారుడు పాపం వెంటనే వైద్యసహాయం దొరికియుంటే బ్రతికేవాడేమో. ప్రమాదములో మరణించేవారు కొంతమందైతే. పాపములో మరణించేవారు వేలాది మంది. త్రాగుడు. వ్యభిచారం, మత్తుమందు తిరుగుబాటువలన ఎన్నెన్నీ కొంపలు కూలిపోతున్నాయో! ఎంతమంది మనశ్శాంతిలేక ఆత్మహత్యకు పూనుకుంటున్నారో? ఎన్నడైనా ఆలోచించారా? 'ఎవ్వరు ఏమైపోతే నాకేం' అను నాస్తికాకరహితమైన మన స్వత్వం పెంపొందించకుండ తమనం దొరికే కొలది శక్తికొలది ఇతరులను వారి బంధములనుండి విడిపించుటకు పూనుకొందాము. మన హృదయం మారితే లోకమే మార్చబడుతుంది. ఈ ఆధ్యాత్మిక మార్పును కలుగచేయు క్రీస్తుప్రభువును గూర్చి తెలుసుకొన్నారా?

—చదలవాడ చంద్రమతిదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీకు బైబిల్ కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలనుకుంటే. ఒక పోస్టుకార్డు మీద మీ అడ్రసు స్పష్టంగా వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము. **Hope**

ఎస్. జాన్ డేవిడ్.
నిరీక్షణ.
పోస్టు బాక్సు : 12.
చిలకలూరిపేట.
గుంటూరు జిల్లా (A. P.)
**A.M.G**

Gospel Message inserted by Mr. S. John David
for A.M.G. Through Hope Advertising.

ఏమి చేయలేరన్నట్టు నిశ్శబ్దంగా ఇంటికి వచ్చారు. ఓ రెండు రోజులు మామూలుగా గడిచాయి. భర్త, పిల్లలు బడులకు వెళ్ళిపోయాక, సీత పనులు పూర్తి చేసుకుని వచ్చి ముందు గది తలుపు తీసింది. ఒక కుర్రవాడు, ఒక నడివయసు స్త్రీ నిల్చున్నారు.

"ఎవరండీ!"

"రఘుగాడు లేడా?" అంటూనే పమిట చెంగు ముఖానికి అడ్డుపెట్టుకుని శోకం తీసింది. "అన్నో! నా అన్నా! నువ్వు నీదారి చూసుకున్నావన్నో! నన్ను గుర్తుపట్టే వాడుడు కరువయ్యాడన్నో!" ఆమె శోకం చుట్టుప్రక్కల వాళ్ళకు ప్రతిధ్వనిస్తుంది. అమ్మలక్కలు తొంగి చూడ సాగేరు.

"అత్తన్నో!" అంటూ మరోసారి శోకం తీసింది. ఫలహారాలు అయ్యాక అసలు సంగతి బయటపెట్టింది.

"మీ మామయ్య కాలం నాటినుంచ చేస్తున్న పొలంగా. పదివేలయితే రిజిష్టరీ అవుతుంది. అదిగో మీ వదిన కొడుకుని చూశావుగా. నోరో నాలుక లేని పిల్లడు. ఆ కాస్త కొంత ఉంటే ఏదో ఆసరా...." అన్నది.

పిన్నిగారూ. పదివేలు పొలం అంటున్నారు. మీదగ్గరేమాత్రముంది?" సీత అడిగింది.

"నా దగ్గరేముందే! ఓ రెండు మూడు వేల అప్పులున్నాయి. ఈ రోజు ... క



"పండుగ పెద్దలు" చిత్రం: గోలి శంకరరావు తెనాలి

ఇంటావిడ బయటకు వచ్చి అడిగినా అడిగింది.

"ఎవరమ్మా సీతా?"

"నాకు తెలియదు."

"ఎలా తెలుస్తుందే అమ్మా, మా నాన్నకి. మీ మామకి పొట్లాట వచ్చేసిందే తల్లీ ...."

"ఇంట్లోకి వచ్చి నిదానంగా చెప్పండి." సీత పిలిచింది. ఓగంట కష్టపడి సీత వివరాలు రాబట్టింది. ఆవిడ రఘుపతి పిన్నితాత కూతురు. రఘుపతి తండ్రి, ఆమె ఎంతో స్నేహంగా ఉండేవారట. దాయాదుల దెబ్బలాటలో అన్నీ మరిచిపోయారట.

ఆ అబ్బాయి ఆవిడ మనవడట. కూతురు రోగిష్టి మనిషట. సీత భోజనం పెట్టింది. పక్క వేసింది. ఆవిడ వసవాసిన పిట్టలా ఒకటే మాటాడుతోంది. చెప్పిందే మళ్ళీ చెబుతుంది. రఘుపతి తల్లిమీద ఒకటే దాడియ. సాయంత్రం రఘుపతి వచ్చాక

పోయినా ఎదేళ్ళకు తిప్పుకుంటామె" అన్నది ధీమాగా.

"మాడండి పిన్నిగారూ! నేనంటున్నానని కోపగించుకోకండి. మీ దగ్గర ఓ అయిదు వేలుంటే మరో అయిదు వేలు అడిగితే అంటం. సూత్రాలుంటే నల్లపూసలకు డబ్బిస్తే సబబు. నల్లపూసలున్నాయి సూత్రాలు చేయించుకుంటానంటే అర్థంలేని పని ...' గట్టిగానే అన్నది. దాంతో ఆవిడ పీఠ అంతా గోల చేసి, నాల్గుతరాల వారిని శపించి వెళ్ళిపోయింది.

"ఏమండీ, మనమేం పిచ్చివాళ్ళమా?" సీత విసుగ్గా భర్తను అడిగింది.

"ఎందుకు?"

"మీ మేనమామకు పొలాలు పోయి అయిదు లక్షలు వచ్చాయి. ఇటు మా పిన్ని అమెరికా వెళ్ళి, బోలెడు సంపాదించుకొచ్చింది. అభినందించాము. సంతోషించాము గాని ఇలా పీక్కు తి—

సీత అడిగిన దాంట్లో తప్పులేదు. ఒకటు వ్యాపారం పెడతామని; ఒకరు పాటు కొంటామని. ఒకటు పెళ్ళికని. పేరంటాలకని అడుగుతూ 'డబ్బులిస్తే రోజే హాయిగా ఉన్నాము' అని చింతించేలా చేశారు. వచ్చి పోయేవారితో రెట్టింపు ఖర్చు, బేంకులో డబ్బు హరించుకుపోయింది. సంవత్సరం తిరిగేసరికి సీతా రఘుపతి పిసినారి దంపతులన్న బిరుదుకూడా పొందారు. ఓ సాయంత్రము రఘు దూరపు బంధువు వచ్చాడు. అతను ఉపోద్ఘాతము లేకుండానే ప్రారంభించాడు.

"ఒరేయ్ రఘూ! లాస్ట్ రిసోర్స్‌గా నీ దగరకు వచ్చాను. ముప్పైవేల రూపాయలు వెంటనే సర్దుబాటు చేయ్యాలి."

"నా దగిర అంత డబ్బెక్కడిదిరా...." రఘుపతి హానెస్ట్‌గా అంతా వివరించాడు.

అయితే అయిందిలే. ఫిక్స్డ్ డిపాజిట్ లోంచి లోన్ తీసి ఇచ్చేయి నేనిచ్చాక కడుదువుగాని."

"మేము..." ఇల్లు కొనుక్కోవాలని చెప్ప లేకపోయాడు.

"ఏమిటో! లాటరీలో వచ్చిన డబ్బే కదా. కష్టపడి సంపాదించినట్టు ముఖం పెడుతున్నావు ...."

రఘుపతి మెతకతనము అతని గడుసుతనము చూసే సరికి మండిపోయింది.

"బావుందండీ! చాలమంది కష్టపడికుండానే డబ్బు వస్తుంది. అందరి దగ్గర మరు చందాలు వసూలు చేస్తున్నారా. ఏం?" అన్నది. మాటా మాటా పెరిగి గలాటా అయ్యింది. వీధిలో వాళ్ళందరికీ భార్య గయ్యాళితనం వల్ల డబ్బు రావటం లేదని చెప్పాడు అతను.

"అందుకే నవమంత్రపు సిరి అన్నారమ్మా."

"కష్టపడి సంపాదిస్తే ఒకరి కష్టసుఖాలు తెలిసేవి. అతను వీరికి ఏమయినా సాయం చేసే ఉంటవమ్మ."

"అమ్మా, నోట్లో నాలుకే ఉండదన్నట్టు తిరిగే మనిషి ఎంత గయ్యాళో."

తమకు రాలేదన్న అక్కసుతో ఇదీ అందరు అనుకున్నారు. తను పేడి సీటికి తోడు చన్నీళ్ళుగా. అయాచితంగా కలిసి వచ్చిన అదృష్టాన్ని కాలదన్నుకుని మిత్రులు కావాలనుకోలేదు సీత. అందుకే అందరు అన్న మాటలు చిరునవ్వుతో స్వీకరించింది. రఘుపతి మాత్రం గోపాలం డబ్బు ఇస్తాడన్న ఆశను చంపుకోలేదు. తెలిసినవారు కనిపిస్తే ముఖం చాటు చేసాడు. "వెధవ లాటరీ వచ్చి, ఎన్ని సమస్యలు తెచ్చింది!" అని విసుక్కుంటాడు. మానవ నైజానికి ఆశ్చర్యపడుతుంటాడు కూడాను.

★